రాగం: శుద్ధధన్యాసి

తాళం: ఆది

వినరో భాగ్యము విష్ణుకథ
వెనుబలమిదివో విష్ణుకథ

1. ఆదినుండి సంధ్యాది విధులలో
వేదంబైనది విష్ణుకథ
నాదినుంచీనిదె నారదాదులచే
వీధి వీధులనె విష్ణుకథ

2. వదలక వేదవ్యాసులు నుడువిన
విదిత పావనము విష్ణుకథ
సదనంబైనది సంకీర్తనయై
వెదకినచోటనే విష్ణుకథ

౩. గొల్లెతలు చల్లలుగొనకొని చిలుకగ
వెల్ల విరియాయె విష్ణుకథ
ఇల్లిదె శ్రీ వేంకటేశ్వరు నామము
వెల్లిగొలిపె నీ విష్ణుకథ